# ఆంధ్రకు పొట్టి కీర్తియేనా! అనుభవించడానికి సౌఖ్యం?

## మద్రాసు కాంగ్రెసేతరప్రభుత్వం విద్యార్థులను దారికి తెచ్చింది! ఆంధ్ర, మైసూరు?

ఆనందం – పరమానందం – బ్రహ్మానందం!

ఆనందానికి ఆరంభం మొన్నటి కాంగ్రెస్ మహాసభ మనవద్ద జరగడంతో కాదు. అంతకుముందెంతోకాలంగా ఆరంభమైనది. ఆరోజులలో పట్టాభి అంతటివాడు కాంగ్రెస్ ప్రెసిడెంటు కావడానికి మహా యజ్ఞం చేయవలసివచ్చింది. ప్రథమ పర్యాయం ఆయన ఓడితే "ఈ ఓటమి నాది" అని గాంధీజీ అన్నారు; అంతట రెండవ పర్యాయం ఆయన పోటీలో నెగ్గి నరికి కాతలు దిగివచ్చారు.

కాని కాలంలో మార్పువచ్చింది. కష్ట సాధ్యమైనది సులభసాధ్యమైనది. రెండు సార్లు మనవారు కాంగ్రెస్ అధ్యక్షులైనారు. కొందరు కేంద్రమంత్రులైనారు. రాష్ట్రపతి పీఠం, న్యాయాధిపతి పీఠం మనకే దక్కినది. ప్రెసిడెంటు పటేల్ అలంకరించిన స్థానం నేడు మనకే దక్కివున్నది.

కాంగ్రెస్ అంతటా దెబ్బతినగా, దానికి కోటలుగా నిల్చిన రాష్ట్రాలలో మనదొకటి!

కాంగ్రెస్ మహాసభను వైభవంగా జరిపించిన గౌరవం మనది! మన ముఖ్యమంత్రి కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీలోకి వచ్చారు! ఈ సమయంలో ఆంధ్రులకు ఇంతకంటే గొప్పకీర్తి ఏమి కావలెను?

కాగా, ప్రాంతీయంగా వర్కింగ్ కమిటీలో ప్రాతినిధ్యం యివ్వలేదన్నారు అనగా అఖిలభారత స్థాయిలోనే మనకి గౌరవం ప్రాప్తించినది!

అంధ్రావనికి ఈ ఆనందోత్సవంద్వారా ముమ్ముందు రాగల లాభములేమిటివి? పొట్టి కీర్తియేనా, అనుభవించడానికి సౌఖ్యం ఏమిలేదా? ఈమాట ఆలోచింపకుండావుండేట్లు మన నాయకులంతా కలిసి కృషిచేస్తారా?

### వారం వారం

దేశ త్రిప్పూ

నాగార్జునసాగర్ ప్రాజెక్టును పూర్తి చేయించడానికి కేంద్రంమీద వీరంతాకలిసి ఒత్తిడిచేస్తారా? ఇది ఇండియా ప్రాజెక్టు—అని పెద్దలచేత గంభీరంగా వీరు పల్కించారుగదా! అదంతా మనకండ్ల నీళ్ళు తుడవడానికి చెప్పిందేనా?—నా నోటిమాట నీళ్ళలో మూటేనా?—లేక ఇండియా ప్రభుత్వం అనేదానిపై మనకేమైనా పలుకుబడి వున్నదని వెల్లడవుతుందా?

స్టీల్‌ప్లాంట్ కోసం జరిగిన ఆందోళన ఏదోవిధాన మనకు ఫలితాన్ని యిస్తుందా, లేదా? ఆ ప్లాంట్ కాకుంటే మరొకటి ఏమైనా వస్తుందా రాదా?

స్మాల్ స్కేల్ ఇండస్ట్రీలెన్నయినా పెట్టడానికి స్తోమతగల మధ్యతరగతి సంపన్నమైనది మనకున్నది. కాని వారికి కలిగిన అవకాశమేదీ?

అవన్నీ సాధించవలెనంటే ప్రతిపక్షాలను, వ్యక్తులలో అన్ని తరగతులవారిని కూడగట్టుకుని ఆంధ్రనాయకులు నడువవలెను. పాలించేపక్షంలోనే విపరీతమైన ఈర్ష్యలు—అసూయలు—పదవులకై పాకులాటలు వర్ధిల్లుతూవుంటే, మనం ఇంక ముందుకు సాగేదెట్లా?

. . .

ఈ సందర్భంలో ఒక్క విషయం గమనించండి. మనమూ, మైసూరూ కాంగ్రెస్ పాలనలోవున్నా, హిందీకి విరుద్ధంగా రేగే అల్లరిని ఆపలేకున్నాము.

తమిళనాడులో కాంగ్రెసేతర ప్రభుత్వం విద్యార్థులను దారికి తెచ్చి, హిందీ–విరుద్ధ–ఉద్యమాన్ని కంట్రోల్ చేస్తున్నది. అక్కడ అణిగేటప్పుడు ఆ

—కొరవ 12 వ పేజీలో

## బ్యాడ్‌మింటన్‌లో 'భారతీయ నక్షత్రం'



ఇటీవల రాజమండ్రిలో జరిగిన అఖిలభారత స్త్రీల బ్యాట్‌మింటన్ పోటీల్లో హైదరాబాద్, కేరళ టీములను చిత్తుగా ఓడగొట్టి, ఆఖర్లో మైసూరుటీముతో చిత్తుగా వోడిపోయినా, కడకు 'రన్నర్స్-అప్' గా వచ్చిన ఆంధ్ర టీములోఆడిన ఐదుగురు యువతుల్లో ముగ్గురు నెల్లూరువారు– ఎడమనుండి వరుసగా మొదటిఆమె శ్రీమతి పి. శారదా వేణుగోపాలరెడ్డి; మూడోఆమె కుమారి బి. నిర్మల; ఐదోఆమె కుమారి బి. శ్రీనివాసులమ్మ; రెండోఆమె సాయిరాణి, నాలగోఆమె శ్రీమతి కుసుమకుమారి–ఇద్దరూగుంటూరువారు. మొత్తంమీద అఖిలభారతస్థాయిలో స్త్రీలబ్యాట్‌మింటన్‌లో అత్యంతప్రతిభను ప్రదర్శించి 'స్టార్ ఆఫ్ ఇండియా' టైటిల్స్ పొందిన ఐదుగురు మహిళల్లో నెల్లూరు బి. శ్రీనివాసులమ్మ కూడా వొకరు. అంటే; యీ ఐదుగురు బ్యాట్‌మింటన్ స్టార్స్ కలిసి వుత్తరోత్తరా ఇండియా నేషనల్ టీముగా ఏర్పడి ఎప్పుడైనా అంతర్జాతీయ స్థాయి పోటీలు జరిగితే వీరు పాల్గొనే అవకాశం వుంటుందన్నమాట. ఈ అపూర్వ గౌరవాన్ని పొందిన కుమారి శ్రీనివాసులమ్మ ఎం.ఎస్‌సి. దొడ్ల కౌసల్యమ్మ మహిళా కళాశాలలో లెక్చరరుగా వుంటున్నారు.

## లోకవృత్తం

లోకసంచారి

### మనం టిబెట్టును భూదానం చేశాం–ఔటర్ మంగోలియానుండి చైనాగుంపును రష్యా తరిమికొట్టింది–ఇదీ మనంనేర్చుకోవలసిన రాజకీయం!

ఔటర్ మంగోలియా మనదేశంతో పొత్తు కుదుర్చుకున్నది. బాగానేవున్నది. ఐతే ఈ ఔటర్ మంగోలియా ప్రాధాన్యం ఏమిటి?

మనకు టిబెట్ ఎటువంటిదో, రష్యాకు ఈ ప్రాంతం అటువంటిది. మనం టిబెట్టును భూదానం చేశాము – ప్రపంచంలో ఇంకెవరికీనేమో మనకు భూదానోద్యమ ప్రశస్తి దక్కింది!– మన నెత్తిమీదకు శత్రువీరాన్ని తెచ్చిపెట్టుకున్నది. రష్యా ఏం చేసింది?

ఔటర్ మంగోలియాను ముట్టినావా ఖబడ్దార్ అని చైనాకు నోటీసిచ్చింది. సరిహద్దున సేనలను నిల్పింది. అల్లరికై అవలినుండి లోనికిచొచ్చిన చైనా గుంపును తరిమికొట్టింది.

అదీ రష్యావద్ద మనం నేర్చుకోవలసిన రాజకీయం!

మనదేశంలోని 'రష్యన్లు' – 'చైనీయులు'– 'రెండుగాచెడిన రేవడ'–'టిబెట్'పై మనకు ప్రబోధించే శాంతిపాఠాలను మనం లక్ష్యం చేయరాదు. తమ జాతీయ శ్రేయస్సుకై రష్యన్లు అవలంబించే పద్ధతి మనం గమనించదగినది. అదే విధంగా మన జాతీయ శ్రేయస్సుకై మనం పాటుపడవలెను.

. . .

చైనా విషయంలో రష్యా మనకంటె జాగృతి కల్గి నడుస్తున్నది. వియత్నాం యుద్ధాన్ని స్వప్రయోజనం కోసం ఎట్లా చైనా దుర్వినియోగం చేస్తున్నదీ మాస్కో రేడియోలో ప్రచారం చేస్తున్నారు. ఆ ప్రచారంలోని ముఖ్యాంశాలను గమనించాం: 1) రష్యా–అమెరికాలకు మధ్య అణుశస్త్రయుద్ధం రావాలని చైనా కోర్కె;

—కొరవ 11 వ పేజీలో


వారిది అనుకూలమైన దాంపత్యం - రెండేళ్ళ క్రితమే పెళ్ళయింది - ఇంకా పిల్లలు పుట్టలేదేమని అడిగితే "ఇప్పుడే వద్దు బాబూ," అంది ఆమె. "పిల్లలు పుట్టగానే సరా? వాళ్ళ ఆలన పాలన సరిగా చూడొద్దూ. వాళ్ళకు తగిన ఖర్చులూ పెట్టాలి - అన్ని సౌకర్యాలు వాళ్ళకు అందజేయలేని స్థితిలో పిల్లలు పుడ్తే ఏం లాభం?"



ఆమె భర్త ఇంకో విషయం చెప్పాడు. "కొంతకాలమయినా బాదరబందీ లేకుండా జీవితాన్ని అనుభవించవద్దటండీ. మాకు ఆర్థిక స్తోమత కలిగినప్పుడే పిల్లల గురించి ఆలోచించాలని ఎప్పుడో నిర్ణయించుకున్నాం. మేమెంతో ఆనందంగా వున్నాము."

వారు ఆనందంగా వున్నారు—

మరి మీరు?



DAVP 67-186




- సింగరాయకొండ స్త్రీ చావు
- ఆములూరుకు హెల్పర్‌లేడు
- కలిచేడు డాక్టరు ; ఒక విజ్ఞప్తి
- రాపూరు ప్రయాణీకులగోడు-టెలిఫోన్ అసౌకర్యం
- జనసంబంధశాఖ పుత్సవాలు
- ఇతర వార్తలు-విశేషాలు

### సింగరాయకొండ స్త్రీ చావు

16 వ తేది రాత్రి ఒక లారీడ్రైవరు, ఒక స్త్రీని పగలివ్వమని బలాత్కరించాడం, ఆమె నిరాకరించగా, ఆమెపై పెట్రోలు పోసి తగులబెట్టి పారిపోయాడని, ఆమె కందుకూరు హాస్పిటల్‌లో చేర్చబడగా, మరణవాఙ్మూలంయిచ్చి ప్రాణాలు విడిచిందని, ఇంతవరకు దీనికి కారకుడైనవారిని పోలిస్ అరెస్టుచేయకపోవడం విచారకరమని సింగరాయకొండనుండి ఒకరు వ్రాస్తున్నారు. సింగరాయకొండలో హద్దులుమీరిన వ్యభిచారవృత్తే ఇలాంటి అకృత్యాలకు కారణమని, దాని నిరోధానికి కూడా పోలిస్‌శాఖ గట్టి చర్యలు తీసుకోవాలనికూడా అతను వ్రాస్తున్నాడు.

స్త్రీ చావునుగూర్చి నెల్లూరులో పోలిస్‌ను విచారిస్తే, సింగరాయకొండ సమీపంలో ఒకలారీ ప్రమాదంలో స్త్రీ చావడంతప్ప, ఈ హత్యోదంతం తెలియదన్నారు. బహుశా కందుకూరు పోలిస్ వద్ద సరైన, సమగ్రమైన వర్తమానం వుండవచ్చు. విచారిస్తాం.

### సౌత్ ఆములూరు హెల్పర్

నెల్లూరుతాలూకా సౌత్ ఆములూరు విద్యుచ్ఛక్తిశాఖకుచెందిన హెల్పర్ నెలపదిహేనురోజులనుంచి లేడట. నెలరోజుల నుండి వీధిదీపాలు వెలిగించేవారు లేరట. పోల్సు నెత్తినబడేట్టున్నాయట. ఈ అబాదర వ్యవహారాన్నిగూర్చి, గ్రామాన్ని చీకటిమయంజేసిన ఈ వృత్తాంతాన్ని గూర్చి పంచాయతీ ప్రెసిడెంటుగారు విద్యుచ్ఛక్తి శాఖాధికారులకు వ్రాశారట. కాని జతగలేదట. సర్వీస్‌కనెక్షన్ల రీడింగులో కూడా వ్యత్యాసాలొస్తున్నాయని ఒకరు చెప్పారు.


ఇంతకాలం హెల్పర్‌లేకుంటే, ఒక గ్రామంలో వీధిదీపాలు నెలలతరబడి వెలగకుంటే, పంచాయతీ వ్రాయడం కూడా జరిగితే, విద్యుచ్ఛక్తిశాఖ నిద్రపోకుంటే ఏదైనా చర్యతీసుకోకుండా వుంటుందా? మేముయిదివరకు చెప్పాము.

—తరువ 10 వ పేజీలో

### ఫామిలీప్లానింగ్ లాటరీ స్కీము!

కుటుంబనియంత్రణగూర్చి ప్రజల మనసుల్లో బాగా నాటుకొనేటట్లుగా చేయాలని మనవారు ఎన్నితంటాలు పడ్తున్నారు!

గూడూరుసమితి ఆధ్వర్యంలో యిటీవల 'వాసక్టమీ ఆపరేషన్లు' చేయించుకున్న 223 మంది పేర్లు వ్రాసి లాటరీలో చీట్లువేస్తే వచ్చిన నలుగురికి గూడూరు ప్రభుత్వ డాక్టరు శ్రీ సి.ఆర్. రెడ్డి తనస్వంత డబ్బు 200 రూపాయలిచ్చి బహుమతులు పంపకం చేయించారు-మొన్నజరిగిన సమితి జనవారోత్సవాల్లో. దండు కృష్ణారెడ్డి,చెన్నూరు 100 రూ.; పి గిలం వండయ్య, గూడూరు-50 రూ.; తూపిలి నరసయ్య, గూడూరు-30 రూ.; బండి చిన్నయ్య,నెల్లటూరు-20 రూ.లు-ఈలాటరీలో పొందారు. డాక్టరు సి. ఆర్. రెడ్డిగారు మొత్తానికి సేవద్వారానేకాక, యిట్టాంటి చిత్రమైన పనులు కూడా చేస్తూ జనరంజకులవుతున్నారు.



రమణారెడ్డిగారి పొగాకు బ్యారెన్లు



ఆత్మకూరు తాలూకా దూబగుంటవద్దవున్న కాకాణి రమణారెడ్డిగారి వర్జీనియా పొగాకుక్షేత్రాన్ని ఢిల్లీనుండి వ్యవసాయశాఖ దండు ఒకటివచ్చి సందర్శించింది. పై వరుసలో ఎడమనుంచి కుడికి: భారతప్రభుత్వ అగ్రికల్చరల్ కమీషనరు డాక్టరు బీమా, కాకాణి రమణారెడ్డి, గుంటూరు అసిస్టెంటు ప్రాజెక్టు ఆఫీసరు కృష్ణరావు, టుబాకో ప్రాజెక్టు ఆఫీసరు పి రామనాథరావు, భారతప్రభుత్వ టొబాకో డెవలప్‌మెంటు డైరెక్టరు కె. సి. చెట్టి, రమణారెడ్డిగారి అల్లుడు జయరామరెడ్డి.

క్రింది వరుసలో ఎడమనుండి కుడికి: ఇండియన్ టుబాకో డెవలప్‌మెంటు కౌన్సిలు ఛేర్మన్ ఎం. మృత్యుంజయరావు, టుబాకో డెవలప్‌మెంటు కౌన్సిలు డిప్యూటీ డైరెక్టరు డాక్టరు వలంటికర్, డిప్యూటీ అగ్రికల్చరల్ మార్కెటింగు అడ్వయిజరు చతుర్వేది, భారతప్రభుత్వ వ్యవసాయ మార్కెటింగుఅడ్వయిజరు బి.డి.టోపి,సీనియర్ మార్కెటింగుఆఫీసరు ఆర్.బి.ఎస్.రావు, రినర్చి ఆఫీసరు విశ్వనాథం, కావలి అసిస్టెంటు ప్రాజెక్టు ఆఫీసరు జగన్నాథం, వింజమూరు టుబాకో అసిస్టెంటు నరసింహం

# నెల్లూరుజిల్లాలో గుంటూరుపొగాకుదృశ్యాలు

ఇంతకాలం నెల్లూరు మైకాకు, గుంటూరు పొగాకుకు ప్రసిద్ధిగావుంటూ వచ్చింది. నెల్లూరు మైకాఅంటే, గుంటూరు పొగాకు వ్యాపారమే ప్రైదేయిగావుంటూ; విదేశీ ద్రవ్యార్జనలోసైతం అగ్రస్థానంలో వుంటూవచ్చింది. గుంటూరు సీమను సౌభాగ్యవంతం చేసిన వర్జీనియా పొగాకు యిప్పుడు నెల్లూరుజిల్లాకువ్యాపించి వరుచుకొంటున్నది. గుంటూరు నల్లరేగడి నేలల్లో పండే వర్జీనియాపొగాకుకంటే నెల్లూరుఎర్రనేలల్లో వుత్పత్తిఅయ్యే పొగాకు శ్రేష్ఠతరమని పరిశోధనలో తేలడం నెల్లూరు మండలీయులు సంతోషించతగిన అంశం. గత సంవత్సరం నెల్లూరుజిల్లా ఎర్రనేలల్లో 600 ఎకరాల్లో వర్జీనియా పొగాకు సాగు ప్రారంభమైతే; ఇప్పుడు అది 4,500 ఎకరాలకు విస్తరించింది.

ఆత్మకూరు తాలూకాలో శ్రీ కాకాణి రమణారెడ్డిగారి ప్రథమ ప్రయత్నం విజయవంతమైంది. భూగర్భ జలనిధులను పైకి తేవడంలో; విస్తృతశాస్త్రీయ పంథాలో పొగాకుసాగును నిర్వహించడంలో ఆయన సాధించిన అద్భుత విజయంమాట అటుంది; ఆత్మకూరుతాలూకా బలరామపురంలో (ఆ క్షేత్ర వసతిరానికి 'బలరామపురం' అని నామకరణంచేశారు శ్రీ రమణారెడ్డి-బలరామరెడ్డి తయనతండ్రి అనేకాదు; బలరాముని ఆయుధం 'నాగలి' కాబట్టి; నాగలి వ్యవసాయానికి సంకేతం కాబట్టి ఆ నామకరణం వుచితంగానేవుంది) తన 60 ఎకరాల పొగాకుక్షేత్రం -యిప్పటివరకూ జిల్లాలోవున్న మొట్టమొదటి పెద్ద పొగాకుక్షేత్రమనే చెప్పవచ్చు.

నెల్లూరు జిల్లాలో విస్తృతమైన పొగాకు వ్యవసాయానికి వైతాళికుడుగా; నెల్లూరు జిల్లా 'పొగాకురాజు'గా (ఇంతకూ ఆయన పొగత్రాగని పొగాకురాజు మాత్రమే) ప్రఖ్యాతి బడసిన శ్రీ రమణారెడ్డి సాధించిన విజయం; జిల్లాలో పొగాకు వ్యాప్తికి రైతాంగంలో కుతూహలాన్ని అత్యంతంగానే కల్గించగలదని ఆశిస్తున్నది.

ఆత్మకూరు దిట్టశిలలో అభివృద్ధిచెందిన రమణారెడ్డిగారి ఆ భూక్షేత్రాన్నికాని, లేదా ఆ మెట్ట తాలూకాల్లో పొగాకు సాగు చేస్తున్న గ్రామాలనుకాని చూస్తుంటే - ఆ పొగాకు పైరు, బ్యారన్లు వగైరాలు గుంటూర్లో వున్నట్లే వుంటుంది; ఆ దృశ్యాలే యిక్కడా ప్రత్యక్షమవుతున్నాయి.

నెల్లూరు జిల్లాలోని వర్జీనియా సాగుకు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల వ్యవసాయ శాఖలు, ప్రసిద్ధ వర్జీనియా పొగాకువ్యాపార సంస్థలు ఐ. ఎల్. టి. డి. వగైరాలు

—తరువ 11 వ పేజీలో



రమణారెడ్డిగారి పొగాకు బ్యారెన్లకు ప్రారంభోత్సవం జరుపుతున్న అగ్రికల్చరల్ కమీషనరు డాక్టరు బీమా. కోటుతో వున్నవారు ఇండియన్ టొబాకో డెవలప్‌మెంటు కౌన్సిల్ ఛేర్మన్ ఎం. మృత్యుంజయరావు

# వారం...వారం...

(3 వ పేజీ తరువాయి)

ఉద్యమం పై పోరులో, మనకావునా విల్వ ఉండకమేమిటి?

ప్రజలకు కాంగ్రెస్‌మీద భక్తి నశించింది. పింకేసినా కాంగ్రెస్‌సంస్థను ఆదరించేరోజులు ఎన్నడో పోయినవి. తమ సమస్యలు కొంతవరకైనా కాంగ్రెస్ ప్రభుత్వంద్వారా గాని, కాంగ్రెస్‌సంస్థ ద్వారాగాని, తీరకపోతే జనం కాంగ్రెస్ పార్టీని విస్మరించకమానరు.

అంతేగాక, పక్కనవున్న కాంగ్రెసేతర ప్రభుత్వంతో తమ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని జనంపోల్చిచూస్తారు.

తమిళనాటి ప్రజల మాతృభాషకు ప్రపంచప్రాధాన్యం తెప్పించేకార్యం కాంగ్రెసేతరప్రభుత్వంలో జరిగింది. హిందీకి విరుద్ధంగా ప్రజలతోబాటుగా కాంగ్రెసేతరప్రభుత్వం ఖండితంగా నిల్చింది. కాగా, హిందీ–విరుద్ధ–ఉద్యమాన్ని దౌర్జన్యమార్గాన నడపరాదని యువజనులకు ఖచ్చితంగాచెప్పగలిగేధైర్యం కాంగ్రెసేతరప్రభుత్వానికే వచ్చింది. కాంగ్రెస్‌చేసిన మంచిపనిని, మద్యనిషేధాన్ని, గౌరవించింది కాంగ్రెసేతర ప్రభుత్వం; అనేక కాంగ్రెస్‌ప్రభుత్వాలు మద్య ప్రవేశాన్ని మళ్లీ తెచ్చిపెట్టినవి.

ఇది కాంగ్రెస్‌ప్రభుత్వాలకు వచ్చిన తలనొప్పి.

' ' '

**దే**శానికి కొంతపని అమృతాంజనంతో కలిగేటట్లున్నది. తమిళప్రత్యేకత అధికమవుతున్నది. ఒకప్పుడు బంగాళంలో వుండేది పిచ్చిధోరణి. ఇప్పుడది తమిళనాడులో కన్పిస్తున్నది.

ప్రపంచ తమిళ సమావేశంలో, తమిళం దేశభాషగా ఎందుకు కారాదు? అని ముఖ్యమంత్రి ప్రశ్నించినాడు. ఒకప్పుడు బంగాళీభాషనుగూర్చి బంగాళీలిట్లే మాట్లాడినారు. అది అంతలోనే ఎగిరిపోయింది. ఇప్పుడు తమిళనాటిని ఆ భావోద్రేకం ఆవేశించింది.

ఆకాశవాణి పనికిరాక పనోలి కావలసివచ్చింది. దాల్మియాపురం కాలాకుడికావలసిందేనట.

ఐతే రక్షణ పరిశ్రమలు తప్పక తమిళనాటిలో పెట్టవలసిందని ముఖ్యమంత్రి ఎలుగెత్తి చాటినాడు. దేశరక్షణకై ఏమైనా చేస్తామని తమిళప్రజల పక్షాన ఆయన పల్కినాడు.

ఇండియా లేకపోతే తమిళనాడు లేదని తమిళులెరుగుదురు. కాని ఇండియాలో తమ ఆధిక్యం స్పష్టం కావలెను. నాగాలాండ్‌లోవలె తమకూ అంగ్లం కావలెను–రెండవభాషగా.

పారిశ్రామిక శాంతికై తమిళనాటి కాంగ్రెసేతర ప్రభుత్వం తపిస్తున్నది. పనిలేనివాడు పనికిరానివాడని తమిళులంతా ఎరుగుదురు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో వచ్చినవిపోను మిగిలిన నదుపాయాలను సలక్షణంగా కాంగ్రెసేతర ప్రభుత్వంలో తమిళులు సాధిస్తారు. ఒకవిధంగా వీరు ఆంగ్లేయుల వంటివారు. కన్సర్వేటివ్ – లేబర్‌పార్టీల వలన, రెంటి వలన, ఆంగ్లేయులు బాగుపడినారు. చర్చిల్‌తో యుద్ధం గెల్చారు; అట్లీతో అన్నపూర్ణను గొల్చారు. ఈ విధంగానే తమిళులు తమ ప్రభుత్వాలను చక్కని సాధనాలుగా వినియోగించుకుంటారు. సమయంపడితేనుబ్బన్నా, అణ్ణా, రాజాజీ, పెరియార్ అంతా ఏకమవుతారు.

' ' '

**త**మిళనాడు ఈ వంక ఒకరకమైన సమస్యగా వుంటే, కాశ్మీర్ మరొక రకమైన సమస్యగా బయలుదేరింది. అది సమస్య కాని సమస్య– కాయ గానికాయ సెంకాయ అన్నట్లు!

కాశ్మీరును పరిష్కరించుకొని తీరవలసిందేనని పాకిస్తాన్ జనరల్ మూసా ప్రకటించాడు. అట్టి పాకిస్తాన్‌తో పొత్తుగలిపి దానిని భారతదేశంతో ఏకం చేస్తానని అబ్దుల్లా అంటాడు. ఆ గొడవలోకి పోక కాశ్మీరుకు నాయకుడవై ప్రజలకు సరియైన మార్గం చూపింది భారత నాయకులలో గొప్పవాడివి కావయ్యా అని స్వతంత్రపార్టీ కార్యదర్శి దాండేకర్ హెచ్చరించాడు.

కాశ్మీరులో ఎన్నికలుపెట్టి, అబ్దుల్లాకు అవకాశమిచ్చి, ఆయనకే మళ్ళీ కాశ్మీరును అప్పగిస్తే, ఆయన భారతావనికి హానిచేయడని రాజాజీ, జయప్రకాశ్‌వంటి పెద్దల అభిప్రాయంగా వున్నది.

కాశ్మీర్ లోగడ స్వేచ్ఛగానే కోరి ఇండియాలో చేరిందని ఇప్పుడూ అబ్దుల్లా అంగీకరిస్తున్నాడు. కాని, ఆ చేరడం జరిగిన తర్వాత కాశ్మీరీలను భారతదేశంలోని పౌరులందరి మాదిరిగా మాదక దాల తక్కువదూపు చూడడం జరిగింది గనక కానుద్యజమెత్తేనని ఆయన వాదిస్తున్నాడు. ఈ వాదం మన కెవరికీ బోధపడేట్లుగా లేదు.

కాశ్మీర్ భారతభాగం గనకనే భారత యువజనులు కాశ్మీర్ రక్షణకై ప్రాణాలిచ్చినారని సాదిక్ పల్కినాడు. అది యుద్ధంలోమాట. శాంతి సమయంలో నిత్యం కాశ్మీర్ ప్రజల పోషణకై భారత్ ఎంతభారం వహిస్తున్నదో తెలియదా? ఇన్ని జరిగినా, కాశ్మీరీలను తక్కువదూపు ఎందులో ఎవరు ఎట్లా చూచినారు?

అబ్దుల్లా కాశ్మీర్ ప్రధానమంత్రి. ఆయన హయాం దాటినపిదప కాశ్మీరు ప్రధాని ముఖ్యమంత్రి అవాడు. మరి ఆయన ఆనాడు ఎందుకు 'విద్రోహం' చేశాడు?

ఇంతకూ ఇండియా ప్రభుత్వవైఖరి అబ్దుల్లా పట్ల ఏమిటి? అన్నిటిపట్ల ఏమిటో, ఇందులోనూ అదే. అనగా?

దేశాన్ని Debating society గా, అంటే వాదోపవాదాల సమాజంగా, మన ప్రభుత్వం తయారు చేస్తుంది. ఆచర్యలలో– ఉద్రేకాలలో– అల్లరులలో– ప్రకటనలలో– సలహాలలో– హితవులలో– నిందలలో– అన్నిటినుంచీ ఏర్పడిన పరిస్థితిని గమనించి, ఇండియా ప్రభుత్వం ఏదో ఒకటి చేస్తుంది. అది ఎవరికీ తృప్తిని కలిగించదు. అందువల్లనే అది మంచి, మధ్యేమార్గమని దాని తలంపు.

అబ్దుల్లాను విడిచేముందు, ఒక క్రైమ్ బాంబును ఇండియా ప్రభుత్వం వదిలింది. దానికొక పేరున్నది– చట్ట వ్యతిరేకచర్యల చట్టం (Unlawful Activities Act). హుషారైన అయూబ్‌ఖాన్ వెంటనే మొత్తుకున్నాడు! నిజమే, పాపం! తనకొకవేళ, విడుదల కాబోయే అబ్దుల్లా పశపడినా, ఈ చట్టం అడ్డంవస్తుంది.

అది కలేచట్టం. సమయానికి వచ్చింది. నాగాలాండ్, మైజోలాండ్, తమిళనాడ్, కాశ్మీర్– ఎక్కడైనాసరే భారతకేంద్రం నుంచి విడిపోయేమాట విన్పించిందంటే చాలు, ఆమాటకారికి మూడిందేననుకోండి!

' ' '

**మ**న అవస్థ ఇట్లావుంటే పాకిస్తాన్ బాధ వర్ణనాతీతంగా వున్నది. తూర్పు–పడమరలవైషమ్యం పెరిగిందట. తూర్పున 'విడిపోయే విద్రోహపు కుట్ర' జరిగిందట. అవల భారత్ సరిహద్దున ఈకుట్రదారులు కొందరు భారతీయులను కలిసినారట. ఏవేవో కథలన్నీ అల్లినారు. ఈ సందర్భంలో మన ప్రతినిధిని పాక్ అధికార్లు తరమడం, మనం సరికి–సరి–వర్తన జరపడం జరిగిందని చదువరు లెరుగుదురు.

ఆ 'కుట్ర' మరీ ముదిరిందట. అందుకని షేక్ ముజీబుర్ రహమాన్ అనే ప్రజానాయకుణ్ణి మళ్ళీ బంధించారు. భుట్టో వంటివాడుకూడా ఈ రహమాన్ గారికై అంటేనే తూర్పున అడుగు ముందుకు వేయగలిగాడు.


ఇదంతాచూచి కొందరు వికటంగా అంటారు: "తుమ్మితే ఊడే ముక్కు (అ తూర్పుముక్క) ఎన్నాళ్ళుంటుంది? దానిని అమ్మానూ ఇచ్చివేసి కాశ్మీర్ లోయను పాకిస్తాన్ పొందరాదా?"– ఇవి తెలిసీ తెలియని మాటలు.

కాశ్మీర్ మన రక్షణకు ముఖ్యం. పూర్తిగా కాశ్మీరును భారత్‌లో కల్పి, అవసరమైతే ఆ ప్రాంతాన్ని ఇండియన్ ఆర్మీకి పశపరచడమే భారత రక్షణ మార్గం.


# మనం కలిసి జరుపుకోవలసిన పండుగ

మన రిపబ్లిక్ యొక్క పద్దెనిమిదవ వార్షికోత్సవం ఈనాడు జరుపుకుంటున్నాము. మన గొప్ప దేశంలో మన విశ్వాసాన్ని సగర్వంగా పునరుద్ఘాటిస్తున్నాము. మన రిపబ్లిక్ క్రొత్త సంవత్సరంలో అడుగుపెట్టున్న సమయంలో ఐకమత్యంలోనే మన శక్తి ఇమిడివుందని మనం మరచిపోకూడదు. ఐకమత్యం ద్వారానే శాంతి, సౌభాగ్యాలను మనం పొందగలము. మన ముందున్న ఉత్కృష్ట కార్యసాధనకు మనల్ని మనం మరలా అంకితం చేసుకుందాము.

ఒక మహా దేశము, ఒక మహా ప్రజ




davp 67/406


Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)